



# గ్రామ పంచాయతీ కార్యాచరణ కమిటీలు

## ప్రాముఖ్యత - పనితీరు

**APSIRD**

**S.Padma Rani, Sr.Faculty,**

**ETC, Srikalahasti**

# కార్యాచరణ కమిటీ అంటే :

- స్థానిక సంస్థలను బలోపేతం చేసే దిశలో, ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం 1994 లోని సెక్షన్ 40 మరియు
- G.O. Ms.NO 174 Dt 04-06-2003 ద్వారా కార్యాచరణ కమిటిలను ఏర్పరుస్తూ  ఆదేశాలు జారీచేసింది.
  - గ్రామ పంచాయతీకి బాధ్యతగల వివిధ అంశాలను 5 భాగాలుగా విభజించి ,ఆ అంశముపై ఆసక్తి, అవగాహన మరియు అనుభవం ఉన్న గ్రామ పంచాయతీ సభ్యులు,  గ్రామము లో స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ఉత్సాహవంతులైన మహిళలు, ఉద్యోగులు, వివిధ కమిటీల సభ్యులు ,ఇతర సంబంధిత వ్యక్తులతో 5 కమిటీలను ఏర్పాటు చేసారు.

# గ్రామ పంచాయతీ సభలు, సమావేశాలు ఉండగా, కార్యాచరణ కమిటీలు ఎందుకు ?

- గ్రామాభివృద్ధి లో ప్రజలను భాగస్వాముల్ని చేయుటకు,గ్రామపంచాయతీ లబ్దిదారుల కమిటీలను ఎన్నుకోవాలని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం 1994 లోని సెక్షన్ 40
- ప్రజలతో వారి సమస్యలను, తగిన పరిష్కారాలను చర్చించి, వారిని పరిపాలనలో భాగస్వాముల్ని చేయడం ద్వారా పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంపొంధిచుటకు.
- లోతుగా సమస్యల గురించి చర్చించి, తగిన పరిష్కారాలతో గ్రామ పంచాయతీకి మార్గదర్శకాలు చేయటానికి.
- ఎప్పటికప్పుడు శాఖల పనితీరును సమీక్ష చేస్తూ, అవసరాలను మండల మరియు జిల్లా స్థాయికి తెలియజేయడానికి.
- సంబంధిత ప్రణాళికలు రచించి గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక తయారీలో సహకరించడానికి.

# 5 కార్యాచరణ కమిటీలు



# 5 కార్యాచరణ కమిటీలు

| | | | | |
|---|---|---|---|---|
| సహజ వనరుల నిర్వహణ కమిటీ | మానవ వనరుల అభివృద్ధి కమిటీ | ఉపాధి కల్పన, స్వయం సహాయక బృందాల కమిటీ | ఆర్థిక ప్రణాళిక కమిటీ | పనులు, మౌలిక వసతుల కమిటీ |

## కమిటీ సభ్యులు

1. సర్పంచ్ చైర్మన్, సర్పంచ్ లేకపోతే ఉపసర్పంచ్ అధ్యక్షులుగా వుంటారు.
2. MPTC ఈ 5 కమిటీలలో మెంబర్ గా వుంటారు.
3. కార్యదర్శి కన్వీనర్ గా వుంటారు.
4. వార్డు సభ్యులు ఒక్కొక్కరు ఒక్కొక్క కమిటీలో మాత్రమే సభ్యులు గా వుండాలి.
5. స్వచ్ఛంద సంస్థల సభ్యులు, ఉద్యోగులు, వివిధ కమిటీ సభ్యులు, నిపుణులైన ఇద్దరు సభ్యులను కో-ఆప్ట్ చేయవచ్చు.
6. కనీసం 7 నుండి 21 మండి సభ్యులు వరకు కమిటీలో నియమించవచ్చు
7. కో-ఆప్ట్ చేసుకోవలసిన సభ్యులను తీర్మానము మేరకు నియమించవచ్చు.
8. కమిటీ చేసిన తీర్మానాలు గ్రామ సభ ఆమోదము పొందాలి.
9. గ్రామ సభ ఆమోదిOచవచ్చు, తిరస్కరించవచ్చు లేక అలాగే ఉంచవచ్చు.

# కార్యాచరణ కమిటీ సమావేశాల ఏర్పాటు

- ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం 1994 నందలి సెక్షన్ 41 ప్రకారం గ్రామ పంచాయతీ సమావేశాలను మరియు కార్యాచరణ కమిటీల సమావేశాలను నిర్వహించాలి.
- జి.ఓ.ఎం.ఎస్ .నెం . 227,తేదీ. 13.4. 1995 అనుగుణంగా కనీసం నెలకు ఒక్క సరి అయినా సమావేశం ఏర్పాటు చేయాలి.
- గ్రామ పంచాయతీల మరియు వాటి కమిటీ ప్రొసీడింగులకు సంబంధించిన నియమావళి ఒకటే.
- ఆయా కమిటీ కి సంబంధించిన అంశాలు చర్చించవలసిన అవసరము ఉన్నప్పుడు అంతా సర్పంచ్ సమావేశము ఏర్పాటు చేసుకోవచ్చు.

పశు పోషణ

వ్యవసాయం

వన సంరక్షణ

నీటి సంరక్షణ

సహజ వనరుల

# 1. సహజ వనరుల నిర్వహణ కార్యాచరణ కమిటీ



## సంబంధిత అంశాలు :

1. నీటి వనరుల సంరక్షణ
2. భూ సంరక్షణ
3. వృక్ష సంపద సంరక్షణ
4. పర్యావరణ సంరక్షణ

## సంబంధిత శాఖలు :

1. గ్రామీణ అభివృద్ధి శాఖ
2. వ్యవసాయ శాఖ
3. అటవీ  అభివృద్ధి శాఖ
4. పశు  సంవర్ధక శాఖ

విపత్తు నిర్వహణ చర్యలు




- MGNREGS ద్వారా చర్యలు తీసుకోవడం
- నీటి పథకాలను అవసరానికి అనుగుణంగా పెంపొందించటం .
- ప్రణాళికలను రచించి గ్రామ సభ దృష్టికి తీసుకురావడం..

**సూచికలు:**

1. మీ గ్రామ పంచాయతి కి పంట సంజీవని కుంటలు ఎన్ని ఉన్నాయి. ఇక ఎన్ని కావాలి ?వినియోగంలో ఉన్న కుంటలు శాతం ఎంత?
2. గ్రామంలో బోరులు ఎన్ని,రీచార్జ్ స్ట్రక్చర్స్ ఎన్నింటికి ఉన్నాయి? ఇంకా ఎన్ని అవసరం?
3. గ్రామ పంచాయతి ఇళ్ల సంఖ్య,ఇంటింటికి ఇంకుడు గుంతలు ఎన్ని ఉన్నాయి? ఇంకా ఎన్ని అవసరం?
4. ప్రభుత్వ భవనాలు ఎన్ని? వాననీటి పరిరక్షణ కట్టడాలు ఎన్నింటికి ఉన్నాయి ?

నీటి సంరక్షణ

సహజ వనరుల



- ➢ వన సంరక్షణ సమితిలు ఏర్పాటు, అటవీ శాఖ వారి సహకారంతో అడవులను సంరక్షించడం .
- ➢ సామాజిక భూములలో పచ్చిక బైళ్లను అభివృద్ధి చేయడం . నర్సరీలను ప్రోత్సహించడం.
- ➢ సామాజిక అడవులు , ఎవెన్యూ ప్లాంటేషన్లు, బండ్ ప్లాంటేషన్లు .మొ

➢ **సూచికలు:**

- ➢ 1. గ్రామ పంచాయతీని కలిపే మార్గాలు (లింక్ రోడ్లు) ఎన్ని కిలోమీటర్లు ?
- ➢ ఎవెన్యూ ప్లాంటేషన్ విస్తీర్ణం ఎంత శాతం? ఇంకా ఎన్ని కి.మీ ఎవెన్యూ ప్లాంటేషన్ చేయవచ్చు.
- ➢ 2. గ్రామానికి చెందిన ఖాళీ భూముల విస్తీర్ణం ఎంత? వివిధ రకాల మొక్కలు, పండ్ల మొక్కలు, ఔషధ మొక్కలు(ఆయుష్ ద్వారా) ఎంత విస్తీర్ణం చేయవచ్చు?
- ➢ 3. గ్రామ పంచాయతీలో జీవ వైవిధ్య పరిరక్షణ కమిటీ ఏర్పాటు అయిందా ?వివిధ మొక్కలను, జంతువులను ఎన్ని గుర్తించారు? వాటి పరిరక్షణకై ఎటువంటి చర్యలు తీసుకున్నారు?
- ➢ 4. గ్రామంలో వన సంరక్షణ, సామాజిక అడవుల పెంపకం చేస్తున్న వ్యక్తులను గుర్తించి,సంస్థలుగా ఏర్పాటు చేసారా?

వన సంరక్షణ

నీటి సంరక్షణ

సహజ వనరుల

- YSR రైతు భరోసా పథకం పటిష్టంగా అమలు చేయడం .
- రాయితీపై విత్తనాల సరఫరా అమలు చేయడం.
- రైతులకు సున్నా వడ్డీ రుణాలు అందించే ఏర్పాట్లు చేయటం.
- 100శాతం భూసార పరీక్షలు నిర్వహించి, సాయిల్ హెల్త్ కార్డ్స్ అందించటం.
- ప్రకృతి/సేంద్రియ/జీరో బడ్జెట్ వ్యవసాయం అమలు చేస్తున్న తీరు.
- YSR రైతు భీమాను రైతులందరికీ అందజేయడం.
- వ్యవసాయానికి సంబంధించిన  కార్యాచరణ ప్రణాళికలను GPDP లో అనుసంధానించడం.
- సూచికలు:


1. భూసార పరీక్షలు రైతుల వారీగా ఎన్ని హెక్టార్ లలో  నిర్వహించారు? ఇంకా పరీక్షలు చేయించని రైతులు, భూముల విస్తీర్ణం శాతం ఎంత?
2. రైతు భరోసా , రైతులకు,కౌలు రైతులకు పెట్టుబడి సహాయం,  సున్నా వడ్డీ రుణాలు
3. నూతన వ్యవసాయ పద్ధతులు ,నీటి సంరక్షణ చర్యలు-బిందు మరియు తుంపర్ల సేద్యం ఎన్ని ఎకరాలలో ఉంది? ఇంకా ఎన్ని ఎకరాలకు చేయవచ్చు?
4. చెక్ డ్యాంలు , పంచాయతీ కుంటలు పంచాయతీ పరిధిలోని ట్యాంకులకు ,మరమత్తులు అవసరమా?

వ్యవసాయం

పశు సంరక్షణ

నీటి సంరక్షణ

సహజ వనరులు



- ఆధునిక వ్యాసాయ , పశు పోషణ పద్దతులపై అవగాహనా కల్పించడం.
- మత్స్య పరిశ్రమ, పశుసంవర్ధక రంగాల ఆధారంగా గ్రామంలో జీవనోపాదులను నెలకొల్పడం.
- చేపల చెరువుల ఆక్రమణలు అరికట్టడం.
- గ్రామంలోని పాడిపశువులకు భీమా చేయించడం.
- గోపాలమిత్ర పధకం అమలు

<u>**సూచికలు:**</u>

1. గ్రామంలో పశు సంపద ఎంత, పశు గ్రాసం ఎన్ని ఎకరాలలో పెంచుతున్నారు? ఇంకా ఎన్ని ఎకరాలలో పెంచవచ్చు?

2. నికరంగా పశువుల ఎరువు ఎంత ?గ్రామములో వినియోగం ఎంత?

3. గ్రామంలోని సంపద తయారీ కేంద్రాలకు ఎంత మంది రైతులు, ఎన్ని తన్నులు పచ్చి ఎరువు తరలిస్తున్నారు. ఇంకా ఎంత మంది రైతులను ప్రత్సహించవచ్చు?

4. సంపద కేంద్రాలలో ఎరువు వినియోగించే రైతులు ఎంత మంది?

పశు పోషణ


వ్యవసాయం

వన సంరక్షణ

నీటి సంరక్షణ

సహజ వనరుల


## 2. మానవ వనరుల అభివృద్ధి కార్యాచరణ కమిటీ



## విద్య

- అమ్మ ఒడి ,జగనన్న విద్య దీవెన , నాడు -నేడు పథకాల అమలు కు సహకరించాలి.
- గ్రామంలో 5-14 సం. పిల్లలు బడి లో ఉండాలి.
- విద్యార్థులు ఉపాధ్యాయుల నిష్పత్తి సరిగ్గా ఉండేలా  చూడాలి.
- విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తున్నారా అని గమనించాలి.
- మధ్యాహ్న భోజనం మెనూ అమలు తీరు గమనించాలి.
- పాఠశాలలో మౌళిక సదుపాయాలు కల్పించాలి.
- గ్రంధాలయాలు –పఠనాలయాలు అభివృద్ధి

## వైద్యం



- 100% రోగనిరోధక టీకాలు ( ఇమ్యూనైజేషన్)
- మాత శిశు మరణాలను అరికట్టడం
- వైద్య ఆరోగ్య శిభిరాలు –ఆసుపత్రి ప్రసవము- పౌష్టిక ఆహారము
- చట్టవిరుద్ధమైన లింగ నిర్ధారణ పరీక్షలు, తద్వారా భ్రూణ హత్యలు
ఆరికట్టడానికి ఎటువంటి అవగాహన కార్యక్రమాలు, చర్యలు చేపడుతున్నారు
- ఇంటింటా ఆరోగ్య రిపోర్టు
- అర్హులు అందరికీ "ఆరోగ్య శ్రీ అరోగ్య ఆసరా సేవలు, విలేజ్.క్లినిక్లు, వార్డు క్లినిక్లు ఏర్పాటు

**మహిళా శిశు సంక్షేమం:** అంగన్వాడీ సెంటర్ల పని తీరు, సదుపాయాలు, న్యూట్రీ గార్డెన్స్,

- గర్భిణీలు ,బాలింతల పౌష్టిక ఆహారం. పౌష్టిక ఆహార లోపం వలన రక్త హీనత వికలాంగత్వం, జన్యు లోపాలు ఉన్న పిల్లలు జన్మించడం.

**సామాజిక అభివృద్ధి:** బాలకార్మికులు ,బాల్య వివాహాలు ,వెట్టి చాకిరీ, జోగిని, దేవదాసి పద్దతుల వంటి అనాచారాలు నిర్మూలించడం.

- జానపద కళలను సజీవమూగా ఉంచడము.
- ప్రజలను మత్తు ప్రజలు మత్తు పదార్థాలు దూరంగా ఉండేటట్లు చూడటం.
- మహిళలకు గల ప్రాధమిక హక్కులపై న్యాయ-చట్ట పరిజ్ఞానం
- యువజన, సహకార సంఘాల ఏర్పాటు మరియు బలోపేతానికి సంహరించడం.

**దివ్యంగుల పరిరక్షణ:** అర్హులందరికీ పెన్షన్లు ,ప్రత్యేక వైద్య సేవలు ,ప్రత్యేక విద్యార్థులకు ప్రత్యేక టీచింగ్ ఎయిడ్స్ ,సమాన అవకాశాలు కల్పించడం

అర్హులందరికీ ఇల్లు

**సంక్షేమ శాఖలు:** వివివిధ శాఖ ల సంక్షేమ పథకాల అమలు.

రెసిడెన్షియల్ హాస్టల్ పనితీరు

# 3. ఉపాధి కల్పన, స్వయంసహాయ బృందాల కార్యాచరణ కమిటీ



- గ్రామపంచాయతీ పరిధిలోని కూలీలు, వలసకూలీల జాబితాలను ప్రతి సంవత్సరం తయారు చేయడం.
- MGNREGS ద్వారా అర్హులైన పేదలను గుర్తించి జాబ్ కార్డులు ఇప్పించటం.
- చేతివృత్తులు, కుటీర పరిశ్రమల అభివృద్ధికి కావలసిన ప్రణాళికను తయారుచేయడం.
- గ్రామీణ వృత్తుల వారు ఆధునికమైన పనిముట్లను ఉపయోగించడాన్ని ప్రోత్సహించడం, ఏర్పాటు చేయడం.
- చదువుకున్న యువతను, నిరుద్యోగులను నైపుణ్యాభివృద్ధి శిక్షణకు పంపేందుకు జాబితాలను సిద్ధం చేయటం.
- ఉపాధి, స్వయం ఉపాధి, చిన్నచిన్న వ్యాపారాల పట్ల యువతకున్న అవకాశాలపట్ల అవగాహన కల్పించడం.
- ఋణ సౌకర్యం కల్పించటం
- యువకులలో మార్కెట్ నైపుణ్యాలు, చిన్న చిన్న వ్యాపార సామర్థ్యాలు పెంచే విధంగా శిక్షణ కార్యక్రమాలు నిర్వహించడం.

# 4. ఆర్ధిక ప్రణాళిక కార్యాచరణ కమిటీ




- ఉపసర్పంచ్  అద్యక్షులు గా వుంటారు.

1. గ్రామం లో పన్ను విధించ తగిన వనరులను మదింపు చేసి పన్ను, ఫీజులు సక్రమంగా వసూలు చేయడం.

2. గ్రామానికి కేటాయించిన అన్ని ఆదాయాలు (రెవెన్యూలు), గ్రామపంచాయతీకి రావలసిన గ్రాంట్ ఇన్ ఎయిడ్లు సకాలంలో సర్దుబాటు చేయించుకోవడం.

3. ప్రజలు ధన, వస్తు, శ్రమ రూప విరాళాల ద్వారా అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనేటట్లుగా ప్రోత్సహించడం.

4. గ్రామ పంచాయతీకి సంబంధించిన నెలవారీ /వార్షిక లెక్కలు, బడ్జెట్లో తయారు చేసి గ్రామ పంచాయతీకి,గ్రామసభకు, ఉన్నత అధికారులకు సకాలంలో సమర్పించడం.

5. లెక్కలు, రిజిస్టర్లు నిరంతరం సక్రమంగా నిర్వహించేటట్లు చర్యలు తీసుకోవడం, ఆడిట్ సకాలంలో పూర్తి చేయించుకోవడం.



## గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక

- ✓ ప్రజల అవసరాల జాబితా తయారు చేయడం, గ్రామ సభలో ప్రాధాన్యతలు నిర్ణయించి,అవసరమైన పెట్టుబడి అంచనాలు తయారు చేయడం, స్థానిక వనరులను సమీకరించడం, వాటిని ప్రస్తుతం గ్రామానికి వున్న గ్రాంటులతో అనుసంధాన పరచుకోవడం, మొత్తం ఆదాయాలను అంచనా గ్రామస్థాయిలో అమలయ్యే వివిధ శాఖల ప్రణాళికలు కార్యక్రమాలు, పథకాల మధ్య సమన్వయాన్నిసాధించి, ఆర్థిక భారాన్ని తగ్గించాలి.

- ✓ గ్రామంలో వున్న భౌతిక వసతులు, ప్రకృతి వనరులు, ఆర్థిక శక్తి సంబంధించిన గ్రామ సమాచారం సేకరించడం.

- ✓ తక్కువ ఖర్చు, ఎక్కువ ప్రయోజనం గల పనులు మరియూ ఖర్చు అవసరము లేని పనులు GPDPలో చేర్చాలి.

- ✓ గ్రామంలో అమలవుతున్న వివిధ పథకాలను, పనులను జాగ్రత్తగా పర్యవేక్షించడం, మూల్యాంకన చేయడం

- ✓ గ్రామ విపత్తు నిర్వహణ ప్రణాళికను GPDPతో అనుసంధానించుకోవడం.


- ✓ ఆయా రంగాలకు నిధులు కేటాయించేటపుడు జెండర్ బడ్జెట్టుకు సంబందించిన అంశాలను పరిగణలోనికి తీసుకోవడం.

- ✓ గ్రామ పంచాయతీలు జెండర్ ఫ్రెండ్లీ, చైల్డ్ ప్రెండ్లీ గా అభివృద్ధి చేయుటకు బాలసభ, మహిళసభలు ఏర్పాటుచేసి వారి అవసరాలు, ప్రాధాన్యతలు GPDPలో పొందుపరచాలి.

# 5. పనులు, మౌలిక వసతుల కార్యాచరణ కమిటీ

1. సామాజిక నడక మరియు మిషన్ అంత్యోదయ సర్వే సమాచారం ఆధారంగా గ్రామపంచాయతీ యొక్క ఆస్తులు, మౌలిక వసతుల వివరాల పట్టికను తయారుచేయడం.
2. చేపట్టవలసిన పనులను గుర్తించి, వాటిని గ్రామసభలో ఉంచి ప్రాధాన్యతలు నిర్ణయించడం.
3. ప్లాన్ ప్లస్ నందు పొందుపరిచిన జి.పి.డి.పి.ని యధాతధంగా అమలుజరిగేలా చూడటం.
4. పూర్తయిన పనుల స్థితిని యాక్షన్ సాఫ్ట్ లో పొందుపరచటం.
5. త్రాగు నీటి వ్యవస్థలు ,విద్యుద్ దీపాలు ,లింక్ రోడ్లు,పంచాయతీ భవనం, ఆరోగ్య కేంద్రం, కమ్యూనిటీ హాలు, మార్కెట్ కాంప్లెక్స్, చెక్ డ్యామ్లు వంటి మౌలిక వసతుల కల్పనకు వ్యూహాలు రచించడం.
6. గ్రామ పంచాయతీ ఆస్తుల పరిరక్షణ.

# కార్యాచరణ కమిటీలు సమర్ధవంతంగా పని చేయుటలో  కార్యదర్శి పాత్ర




1. కార్యాచరణ కమిటీలు గురించి , వారి బాధ్యతల గురించి, గ్రామ అభివృద్ధిలో వీరి చురుకైన పాత్ర పోషించవలసి ఉంటుంది అని ముందుగానే అవగాహన కల్పించాలి.
2. సభ్యుల ఎంపిక విషయంలో సభ్యుల ఉత్సాహం మరియు అనుభవం మేరకు ఎంపిక చేసుకునే విధంగా ప్రోత్సహించాలి.
3. అన్ని కమిటీలకు సంబందించిన శాఖాధికారులతో సమన్వయపరుస్తూ సమావేశాలు ఏర్పాటుకు కృషి చేయాలి.
4. కమిటీ సమావేశాలకు సంబందించిన రిజిస్టర్లు తప్పక పాటించాలి.
5. కమిటీ తీర్మానాలపై గ్రామ సభలో మరియు పంచాయతీ సమావేశాలలో చర్చ జరిగేలా అజెండా తయారు చేసేలా సూచనలు ఇవ్వాలి.
6. కార్యాచరణ కమిటీలు బలోపేతం అవుటలో, సమర్ధవంతంగా పని చేయుటలో  ముఖ్య భూమిక పోషించాలి.


రేపటి తరానికి పునాది వేద్దాం ....
Thank You

## కార్యాచరణ కమిటీలపై  సమాచారం కొరకు, సందేహాల నివృత్తి కొరకు సంప్రదించవలసిన ఫోన్ నంబర్ :



**S. Padma Rani**

Sr.Faculty, E.T.C,
Srikalahasti

9492176183

Districts: Anantapur, Chittoor, Kurnool, YSR Kadapa



**M.S.N.Reddy**

Faculty, E.T.C

Samalkot

986629634

Dts: East Godavari, West Godavari, Vizag, Srikakulam Vijayanagaram,



**BalaVasudhar**

Faculty, E.T.C

Bapatla

7780396421

Districts: Nellore, Guntur, Krishna, Prakasam,